ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -307 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 10 ఫిబ్రవరి 2025

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో
# నలుగురి అరెస్టు

ఆధారాలు ముందుపెట్టి
ప్రశ్నించిన అధికారులు
విచారణలో నీళ్లు
నమిలిన నిందితులు
20 వరకు రిమాండ్
విధించిన న్యాయమూర్తి



అమరావతి, ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదులపై నమో దైన కేసులో కీలక అడుగు పడింది. ఉత్తరా ఖండ్ రాష్ట్రం రూర్కీలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విపిన్' జైన్, సామిల్ జైన్, శ్రీకాళహస్తి సమీపంలోని పెను బాకలో ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్ లిమి టెడ్ సీఈవో అపూర్వ బావడా, తమిళనాడు. రాష్ట్రం దిండిగల్లోని ఏఆర్ డెయిరీ ఎండీ డా. రాజు రాజశేఖరన్లను సిట్ అధికారులు ఆది వారం సాయంత్రం తిరుపతిలో అరెస్టు చేశారు. రాత్రి 10.30కు రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి నివాసంలో నిందితులను ప్రవేశ పెట్టారు. వారికి ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. ఈ కేసులో ఇవే తొలి అరెస్టులు, వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయా రీకి కల్తీ నెయ్యి సరఫరా
చేశారనే ఫిర్యాదుపై గతేడాది సెప్టెంబరు 25న

మిగతా 2లో

## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..
# 31 మంది
## మావోయిస్టుల మృతి

- ఇద్దరు జవాన్లూ మృతి
- హతుల్లో మావోయిస్టు అగ్రనేతలు?
- 20 మంది పురుషులు, 11మంది మహిళలు ఉన్నట్లు గుర్తింపు
- నారాయణపూర్ జిల్లా కేంద్రానికి మృతదేహాల తరలింపు
- బలగాలపై హోం మంత్రి అమిత్‌షా ప్రశంసలు
- వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని ప్రతిన



ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :
ఛత్తీస్ గఢ్ లో ఆదివారం ఉదయం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఎదురుకాల్పులు జరగగా 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత 12 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే, ఘటనా స్థలంలో మరిన్ని మృతదేహాలను గుర్తించామని, ఇప్పటి వరకు 31 మంది చనిపోయారని వివరించారు.

మిగతా 2లో

### పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
## ట్రాక్టర్ బోల్తా
## నలుగు కూలీలు మృతి !



పల్నాడు : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలి పని ముగించుకుని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ముప్పాళ్ల మండలం బొల్లవరం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను నత్తెనపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో 25 మంది మహిళా కూలీలు ఉన్నారు.

## జలవనరుల శాఖలో
# ప్రాజెక్టు టూరిజం!

పర్యాటక శాఖ భాగస్వామ్యంతో
ప్రైవేటు సంస్థలకూ ఆహ్వానం
సోలార్ ప్యానళ్లతో విద్యుదుత్పత్తి
ఫ్లోటింగ్ సోలర్ ప్యానళ్లూ ఏర్పాటు
ఆదాయార్జనకు ప్రణాళికలు



అమరావతి, ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :
జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఆదాయార్జనపై దృష్టి సారిస్తున్నారు. ఇందుకోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. టెంపుల్ టూరిజం తరహాలో ప్రాజెక్టు టూరిజాన్ని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం వల్ల అదనపు ఆదాయం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇం దుకోసం పర్యాటక శాఖ భాగస్వామ్యంతో పా టు ప్రైవేటు సంస్థలనూ ఆహ్వానించాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టు ప్రాంతం, కాలువ గట్ల వద్ద సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయ డం ద్వారా విద్యుదుత్పత్తిని చేపట్టడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని భావిస్తున్నారు. ఇదే సమయంలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ప్యానళ్లను నదీ జలాలు, ప్రాజెక్టుల వద్ద ఏర్పాటు చేయడం ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని చేయవచ్చని యోచిస్తున్నారు.

## మణిపూర్ ముఖ్యమంత్రి
# బీరెన్ సింగ్ రాజీనామా

మణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్
సాయంత్రానికి రాజీనామా



ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :
కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ...

మిగతా 2లో



2లో

## తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్

కిరణ్ రాయల్ పై మహిళ
సంచలన ఆరోపణలు
మహిళతో కిరణ్ రాయల్
సన్నిహితంగా ఉన్న వీడియోలు వైరల్
కిరణ్ రాయల్ ను పార్టీకి దూరంగా
ఉంచిన జనసేన హైకమాండ్

# దక్షిణాది రాష్ట్రాలు
# ఏకం కావాలి

కుటుంబ నియంత్రణ పాటిస్తే.. శిక్షిస్తారా?
జనాభా దామాషాతో పునర్విభజన చేస్తే
బిమారు రాష్ట్రాలతోనే కేంద్రంలో సర్కారు
దక్షిణాది రాష్ట్రాల అవసరం ఉండదు
ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం
పునర్విభజనలో రాష్ట్రాల్లో ఉన్న సీట్లను 50శాతం
పెంచాలి.. దీంతో అన్ని రాష్ట్రాల్లో పెరుగుతాయి
ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
ఈ విధానంతో స్థానిక సంస్థలుగా రాష్ట్రాలు
ప్రధాని మోదీ అసలు ఉద్దేశం అదే
మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్
లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

2లో




## అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కలకలం...

ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ జగదీశ్
కొన్నిరోజులుగా అనంతపురం
జిల్లాలో దార్ గ్యాంగ్ కదలికలు
అప్రమత్తమైన పోలీసులు
గత నెలలో మూడు ఇళ్లలో చోరీ



2లో

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు.

## అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కలకలం...

### ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ జగదీశ్

ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :

అనంతపురం జిల్లాలో గత కొన్ని రోజులుగా దార్ గ్యాంగ్ కలకలం రేగింది. మధ్యప్రదేశ్ కు చెందిన ఈ దార్ గ్యాంగ్ చోరీలు చేయడంలో ఆరితేరింది. అనంతపురం జిల్లాలో ఈ ముఠా సభ్యుల కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలువురు దార్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ పి.జగదీశ్ నేడు మీడియా సమావేశం నిర్వహించారు. దార్ గ్యాంగులోని ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరో ఇద్దరు పరారయ్యారని వెల్లడించారు. నిందితుల నుంచి రూ.90 లక్షల విలువైన ఆభరణాలు, రూ.19.35 లక్షల నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దార్ ముఠా సభ్యులు గత నెలలో అనంతపురంలో మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారని ఎస్పీ వివరించారు. ఈ ముఠాలోని ఒక సభ్యుడిపై ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఏకంగా 32 కేసులు ఉన్నాయని వెల్లడించారు.

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో నలుగురి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్లో కేసు నమో దైంది. దీని పై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఏపీ పోలీసు అధికారులతో ఏర్పాటైన సిటీ ఇటీవల దర్యాప్తు ముమ్మరం చేసింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, ఇతర సభ్యులు. గత మూడు రోజులుగా వైష్ణవి డెయిరీకి చెందిన డ్రైవర్లు. తితిదే సిబ్బందిని విచారించారు... అక్కడ వెల్లడైన సమాచారం ఆధారంగా విపిన్ జైన్, పొమిట్ జైన్, అపూర్వ చావడా, రాజు రాజశేఖరన్ లను ఆదివారం విచారణకు పిలిపించి ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ పేరుతో శ్రీవైష్ణవి డెయిరీ ప్రతిని దులే తితిదేకు నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకు న్నట్లు సిట్ తేల్చింది. ఏఆర్ డెయిరీ పేరును ముందు పెట్టి తప్పుడు చాక్యుమెంట్లు, సీళ్లు, ఇతర పత్రాలు ఉపయోగించి టెండర్లలో పాల్గొనట్లు గుర్తించింది. అసలు భోలేబాబాకూ భారీ ఎత్తున నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని, ఆ సంస్థ మిగతా చోట్ల సేక రించి సరఫరా చేసిందని గుర్తించింది. వీటిపై సిట్ అధికారులు వేసిన ప్రశ్నలకు డెయిరీ ప్రతినిధులు సమాదా సమివ్వలేదు. భోలేబాబా నుంచి కిలో నెయ్యి రూ.355న్న కొను గోలు చేసి శ్రీవైష్ణవి డెయిరీ ఏఆర్ డెయిరీకి రూ.310,808 సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఎక్కువ ధరకు కొని తక్కువ మొత్తానికి సరఫరా చేయడం ఎలా సాధ్యం? కల్తీ చేయలేదా? అని విచారణలో ప్రశ్నించగా, డెయిరీ ప్రతినిధులు స్పందించలేదని సమాచారం.

## తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్

**కిరణ్ రాయల్ పై మహిళ సంచలన ఆరోపణలు**

**మహిళతో కిరణ్ రాయల్ సన్నిహితంగా ఉన్న వీడియోలు వైరల్**

**కిరణ్ రాయల్ ను పార్టీకి దూరంగా ఉంచిన జనసేన హైకమాండ్**

జనసేన నేత కిరణ్ రాయల్... ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సదరు మహిళ కిరణ్ రాయల్ పై తీవ్ర ఆరోపణలు కూడా చేసింది. ఈ నేపథ్యంలో, కిరణ్ రాయల్ ను జనసేన పార్టీ అధికారిక కార్యకలాపాలకు దూరంగా ఉంచింది. కాగా, కిరణ్ రాయల్ పోలీసులను ఆశ్రయించారు. తన ఫోన్ డేటాను తస్కరించి తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అనంతరం కిరణ్ రాయల్ మాట్లాడుతూ, వైసీపీ నేతలు బెదిరింపులతో తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలతో దుష్ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా పోలీసులకు తెలియజేశానని వివరించారు. ఎప్పుడో పదేళ్ల కిందట సమసిపోయిన వ్యవహారాన్ని ఇప్పుడు తెరపైకి తెస్తున్నారని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని మండిపడ్డారు. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నానని వెల్లడించారు. తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని వెల్లడించారు.

# జలవనరుల శాఖలో ప్రాజెక్టు టూరిజం!

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక రాష్ట్రం ఈ తరహా విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తోందని చెబుతున్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలోని సాగునీటి యాజమాన్య సంఘాల ద్వారా నీటి తీరువాను సక్రమంగా వసూలు చేయడం ద్వారా పూర్తిస్థాయిలో ఆదాయాన్ని పొందే వీలుంటుందని భావిస్తున్నారు. అలాగే పారిశ్రామిక సంస్థల నుంచి సెస్‌ను గరిష్ఠ స్థాయిలో వసూలు చేయడంపై దృష్టి సారించాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జల వనరుల శాఖ సిబ్బంది కోసం నిర్మించే కాలనీలను అభివృద్ధి చేయడం ద్వారా కూడా అదనపు ఆదాయం పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుకు తీసుకురావాలన్న యోచనలో జల వనరుల శాఖ ఉంది.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో జల వనరుల శాఖ ఏటా పది నుంచి పదిహేను వేల కోట్ల రూపాయల దాకా బడ్జెట్‌లో కేటాయింపులకు నోచుకోలేకపోతోంది. ఫలితంగా ఇప్పటికే నిర్మించిన ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణే భారంగా మారుతోంది. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇతర ఆదాయ మార్గాలతో పాటు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సేకరించిన మిగులు భూమిని 'ల్యాండ్ బ్యాంక్'గా మార్చుకోవాలని నిర్ణయించింది. నిరుపయోగంగా వదిలేయడం వల్ల విలువైన ఆస్తి అన్యాక్రాంతమవుతోందని, ఇతర శాఖలు చేజిక్కించుకుంటున్నాయని చెబుతోంది. విజయవాడ, విశాఖపట్నం సహా ప్రముఖ నగరాలు, పట్టణాల్లో జల వనరుల శాఖకు చెందిన విలువైన భూములు, భవనాలను ఇతర శాఖలు సొంతం చేసుకున్నాయి.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడ్డారని సమాచారం. ఘటనా స్థలం నుంచి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో డీఆర్ జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఆ చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడపడుతున్నాయి. ఇటీవల ఒడిశా-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. కుల్హాడీఘాట్ లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. తాజాగా ఆదివారం చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో బీజాపూర్ జిల్లాలో 31 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సమాధానమివ్వలేదు. మహిళా మావోయిస్టులు ఉన్నారు. బస్తర్ ఐజీ పి. సుందర్రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లా పరిధిలో పోలీసు బలగాల పై దాడి చేసేందుకు మావోయిస్టులు



వ్యూహం రచించారు. ఇంద్రావతి నేష నల్ పార్క్ సమీప అటవీ ప్రాంతంలోకి పెద్దసంఖ్యలో చేరుకున్నారు. దీనిపై నిఘా వర్గాలకు సమాచారం అందడంతో బీజాపూర్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, బస్తర్ ఫైటర్స్ బృందాల్లోని జవాన్లు సుమారు వెయ్యి మంది నాలుగు రోజుల నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరికి నేషనల్ పార్క్ సమీప ఆటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం 8 గంటలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. వారు కాల్పులకు దిగ డంతో భద్రతా బలగాలు ప్రతిపాటించడం ప్రారంబిం చాయి. ఇరువర్గాల మధ్య మధ్యాహ్నం వరకు భీకర కాల్పులు జరిగాయి. కాల్పులు తగ్గాక 31 మంది మావో యిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టుల్లో ఇద్దరిని మద్దేడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్న, పశ్చిమ బస్తర్ డివిజనల్ కమిటీ కార్యదర్శి డివిజనల్ చేతనా నాట్యమంచ్ ఇన్చార్జి హుంగా కర్మగా గుర్తించారు. మిగిలినవారిని గుర్తిం వాల్సి ఉంది. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లలో ఎస్టీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ సరేశ్కు మార్ ధ్రువ్(410), డీఆర్డీ కానిస్టేబుల్ వసిత్ రౌతే(40) ఉన్నారు. ఎస్టీ 25 కాని స్టేబుళ్లు గులాబ్ మాండవి, జగ్గు కల్బు గాయపడగా.. హెలీకాప్టర్లో రాయ్పూర్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు ఉన్నతా దికారులు ఘటన స్థలంలో ఏకే-17 తుపాకులు, ఇన్సాస్, 308, 12 బోర్, బ్యారెల్ గ్రనేడ్ లాంచర్, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రి అభ్యమయ్యాయి. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. తెలిపారు. ఎదురుకాల్పుల ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని మావోయిస్టుల రహి తంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి వారిని నిర్మూలిస్తామని 'ఎక్స్'లో పునరుద్ఘాటించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) : రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50శాతం సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

### రాష్ట్రాలపై పెత్తనానికి యత్నం

రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

### పీవీపై బీజేపీ వాట్సాప్ వర్సిటీ ప్రచారం

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హెూంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్‌కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు.

### ప్రజలు మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదు

ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీ య, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు. "ప్రజలు తమ ఓటు వృథా కావొద్దని భావిస్తున్నారు. దాంతో.. రెండు పార్టీల మధ్యే ఎన్నికలు కేంద్రీకృతమవుతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎసకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారం చేసినా.. బీజేపీకి 13శాతం ఓట్లే వచ్చాయి. నిజానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసకు డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. అధికారంలోకి వచ్చింది" అని చెప్పారు. ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందని రేవంత్ అభిప్రాయపడ్డారు. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోదీ పేరుతో ఓట్లడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి పేరుతో ఓట్లడిగితే.. ఓటర్లు అగ్రకులాన్ని చూస్తారు. తాము బీసీలమని, రేవంత్‌కు ఎందుకేయాలని అడుగుతారు. అదే సోని యా పేరుతో ఓట్లడిగితే.. కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం" అని వివరించారు.




### ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీనే లక్ష్యం

తెలంగాణ జీఎస్డీపీ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామన్నారు. "తెలంగాణ రా ష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఔవుటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చా ర్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెకార్ట్స్‌తో 100శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందులో ఏఐ సిటీ ఉంటుంది. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ నిర్మిస్తున్నాం. దావోసలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేప ట్టాం. మూసీ ఒడ్డున 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నాం. మాకు తీరప్రాంతం లేదు. అందుకే.. డ్రైపోర్టులను నిర్మిస్తాం. వాటిని ఏపీలోని సీపోర్టులతో లింక్ చేస్తాం. హైదరాబాద్ వృద్ధి చెందితే.. తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. రీజనల్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రైల్వేను నిర్మించాలని నిర్ణయించాం. ఇటీవల ఎనర్జీ పాలసీని తీసుకొచ్చి, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో తెలంగాణ తొలిస్థానంలో ఉంది. 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీగా మారుస్తున్నాం. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందంజలో ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

### ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినం!

సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దాన్ని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపైనా తీర్మానం చేశామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే ప్రకారం అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, గ్లోబల్ ఏఐ యూసేజ్ నివేదిక ప్రకారం ఏఐలో తామే మొదటి స్థానంలో ఉన్నామని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ టాప్‌లో ఉందని, 2035 కల్లా తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారితే.. అది దేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని ఆయన ప్రశ్నించారు.

# విజిబుల్ పోలీసింగ్ పెంచడం... రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**గత వారం రోజుల నుండి జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు**

**డ్రంకన్ డ్రైవ్ కింద 316 కేసులు నమోదు చేసిన పోలీసులు.**

**ఓపెన్ డ్రింకింగ్ పై 659 కేసులు.**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు.విజిబుల్ పోలీసింగ్ పెంచి ప్రజల్లో భద్రత భావం పెంపొందించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. గత వారం రోజులలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు.

గత వారం రోజుల లో రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వాహనచోదకుల పై ఎం. వి ఈ - చలాన్ కేసులు మొత్తం 2,966 నమోదు చేసి రూ. 6,96,770 ల జరిమానాలు నమోదు చేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 659 , డ్రంకన్ డ్రైవ్ కేసులు 316 నమోదు చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్





112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న కెవి సుబ్బారెడ్డి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**-ప్రొఫెషనల్ స్టూడెంట్ నెట్వర్క్**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగర శివారులోని కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేసి అడ్మిషన్ ఇవ్వకుండా, డబ్బులు వాపస్ ఇవ్వకుండా ఉండడం, అలాగే ట్రైనింగ్ ప్లేస్మెంట్ పేరుతో వసూలు చేయడం, సెమిస్టర్ పరీక్షలకు యూనివర్సిటీ నిర్దేశించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేయడం, ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే విద్యార్థుల నుండి అదనంగా వసూలు చేస్తున్నాడని ప్రొఫెషనల్ స్టూడెంట్స్ నెట్వర్క్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ అమర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్లు మొదలు అవ్వకముందే సీట్లన్నీ ఫుల్ అయ్యాయి ఒక్క సీటు మాత్రమే ఉంది మీరు ఈరోజు డబ్బులు కడితేనే ఉంటుంది లేదంటే లేదని హడావిడి చేసి విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి అడ్మిషన్ల సమయం వచ్చినప్పుడు సడన్గా ఫోన్ చేసి అన్ని సర్టిఫికెట్లను మరియు పూర్తి ఫీజులు చెల్లిస్తేనే అడ్మిషన్ ఉంటుంది లేదంటే ఉండదు అని తెలపడం అంతకంటే ముందు కట్టినటువంటి ఫీజును తిరిగి విద్యార్థులకు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటున్నరు. ఉదాహరణకు డోన్



Dr. K.V. Subba Reddy Institute of Management
Opp : Dupadu Railway Station, N.H - 7, KURNOOL - 518 218.(A.P.)
Ph : 08518-287618/19/20/21/70/71, Cell : 7680076602
RECEIPT
No.KVSM 4504 Date 16/04/2024
Name P.V.SULURI ASHOK
Course MBA New Admission
Branch ........ Roll No. ........

| S.No. | PARTICULARS | AMOUNT Rs. | Ps. |
|---|---|---|---|
| 1. | Admission Fee Online | 5000/- | |
| 2. | Tuition Fee UTR 41077 | | |
| 3. | U.D.F. 3111403 | | |
| 4. | Caution Deposit ........ | | |
| 5. | Hostel Fee ........ | | |
| 6. | Special Fee ........ | | |
| 7. | Exam Fee ........ | | |
| 8. | CRT & Placement Fee ........ | | |
| 9. | Miscellaneous Fee ........ | | |
| | TOTAL | 5000/- | |

Received Rupees Five thousand
D.D. / P.O. No. ........ Date ........
: Fee once paid will not be refunded
Accountant

మండలం వెంకట్ నాయన పల్లి గ్రామానికి చెందిన కుసులూరు అశోక్ ఎంబీఏ కోసం 5వేల రూపాయలను చెల్లిస్తే తిరిగి అడ్మిషన్ ఇవ్వలేదు డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. అలాగే కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షల ఫీజు యూనివర్సిటీ నిర్దేశించిన వాటికంటే ఎక్కువ వసూలు చేయడం, బిల్డింగ్ ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ పేరుతో అక్రమంగా విద్యార్థుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఎవరైనా విద్యార్థులు ఎందుకని ప్రశ్నిస్తే వారిపై ఇంటర్నల్ మార్కులు రావాలంటే కట్టాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విచారించి కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అక్రమాల పైన జేఎన్టీయూ అనంతపురం మరియు ఉన్నత విద్య శాఖ మండలి వెంటనే విచారించి ఆ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.



JNTUA COLLEGE OF ENGINEERING (AUTONOMOUS) ANANTHAPURAMU
ACADEMIC SECTION
B.TECH EXAMINATION NOTIFICATION

| S.No. | Examination | Commencement of Examinations |
|---|---|---|
| 1 | III B. Tech. I SEM (R17 & R19) & II SEM (R17 & R20) Supplementary Examinations, DEC/ JAN - 2024 - 25 | 28.12.2024 |

Candidates appearing for the above examinations are hereby informed that the Examination Registration Forms can be obtained from the office of Academic Section or can be downloaded from the link: https://www.jntuacea.ac.in/pdfs/erp.pdf. The examination fee as stated below has to be paid through challan (https://www.jntuacea.ac.in/pdfs/Challan_Form_with%20Rates.pdf)/Swiping Machine available at academic section. The Registration form along with challan should be handed over in the Academic Section on or before the due dates given below:

| | |
|---|---|
| Without Late Fee | 20.12.2024 |
| With Late Fee of Rs.100/- | 21.12.2024 |
| With Late Fee of Rs.1000/- | 23.12.2024 |

| EXAMINATION FEE | |
|---|---|
| For Whole Examination (All Subjects) | Rs.700/- |
| For One Subject (Theory/Practical) | Rs.300/- |
| For Two Subjects (Theory/Practical/Both) | Rs.400/- |
| For Three Subjects (Theory/Practical/Both) | Rs.500/- |
| For Four or More Subjects (Theory/Practical/Both) | Rs.600/- |
| Memorandum of Marks (Mandatory) | Rs.10/- |

Note: 1. It is mandatory to submit Original ... and a photocopy of the marks ... to the subject(s) failed ...
2. Hall tickets will be issued to the eligible students who fulfill the academic requirements of the college.
3. No Student is allowed for End laboratory Examinations without Hall ticket.
4. The detailed timetables will be notified shortly.
5. The QR Link of the application form and challan form are provided overleaf

Hall-Tickets will be issued from 21.12.2024 onwards and it is mandatory to carry hall-tickets and college ID Cards to all external examinations. The Time-Table for the above Examinations will be announced later.

PRINCIPAL



CIRCULAR

I B. Tech I Semester (R23) End Examinations will commence from 07.02.2024 . Copy of timetables is displayed on college website and exam notice boards.
The important dates are as follows.

a) Registration for exams commences from : 06-01-2024
b) Applications will be accepted from : 06-01-2024
c) Last date for submission of application form without fine : 18-01-2024
d) Last date for submission of application form with fine : 06-02-2024

- NO APPLICATION WILL BE ACCEPTED AFTER THE CLOSURE OF LAST DATE
- APPLICATIONS WILL BE ACCEPTED FROM THE CANDIDATES WHO CLEAR THE COLLEGE FEE DUES.

Students shall follow the Instructions given below and submit the application along with fees receipt within the stipulated time.

INSTRUCTIONS FOR END EXAMS
1. Applications are available at the office of the Principal and duly filled-in applications should be handed over in the college office along with necessary fee.
2. No student is allowed for laboratory examinations without Hall Ticket.
3. Hall tickets will be issued only to the eligible candidates who fulfill the academic requirements of the College.
4. Controller of Examinations is requested to verify the eligibility of the registration for examination in respect of malpractice/court cases/credits.
5. Controller of Examinations is requested to inform the students that mere payment of examination fee does not guarantee eligibility for appearing for examinations.
6. Detailed timetables will be notified in the website: www.drkvsrit.in under 'Examinations',
7. The Examination Fees need to be paid through offline mode only.

The schedule for the payment of examination fees is as follows.

For Regular Candidates:
Semester Pattern Evaluation Fee (Theory & Practical) : Rs 1500-00
Processing Fee : Rs 20-00
Note: All the students are advised to submit the examination applications well in advance to avoid last minute rush

The following is the penal fee for the application received after 18.01.2024

| | | | |
|---|---|---|---|
| A. | On or Before | 21.01.2024 | : Rs 100.00 |
| B. | On or Before | 24.01.2024 | : Rs 1000.00 |
| C. | On or Before | 27.01.2024 | : Rs 3000.00 |
| D | On or Before | 06.02.2024 | : Rs 5000.00 |

PRINCIPAL
Dr. K.V. Subba Reddy Inst. of
Dupadu (V), N.H-44, Kurnool-51

# కార్బైడ్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించాలి

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, పిఎఫ్ జమ చేయాలి.





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 09 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు రూరల్ మండలం బి బి దీన్నే దేవరపాడు గ్రామ పరిధిలో ఉన్న కార్బైడ్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని యూనియన్ నాయకులు పథకంలో కార్మికులు కోరారు. కార్మికులందరూ కలిసి కార్బైడ్ ఫ్యాక్టరీ ఎదుట పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఐదు కోట్లు పెండింగ్ పిఎఫ్ యాజమాన్యం జమ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదిశేషన్న లక్ష్మన్న భక్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాలానుగుణంగా ఓవైపు కార్మికులు మరణిస్తున్నారని, మరోవైపు ఉన్న ఉపాధి లేక జీవనం కష్టమైందని రాష్ట్ర ప్రభుత్వం కార్బైడ్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని 120 మంది కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఐదు కోట్లు పెండింగ్ పిఎఫ్ జమ చేయాలని వెంటనే కార్బైడ్ ఫ్యాక్టరీ తెరిపించే లాగా చూడాలని కోరారు. విలువైన పరిశ్రమ భూములు అమ్ముకోవాలని కొత్త యాజమాన్యం చూస్తుందని జిల్లాలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి దీనిపై స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమంలో కాపాడి కార్మికులకు ఉపాధి కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివ సోలోమాన్ బత కన్నా, ఆనంద్ ప్రసాద్ సుబ్బరాయుడు అంజన మూర్తి మీసాల సుమలత పాల్గొన్నారు.

# వీకర్ సెక్షన్ కాలనీ కూడలిలో రోడ్డు సమస్య పరిష్కరించి ప్రమాదాలు నివారించాలి

**-సిపిఎం**



**కర్నూలు ఫిబ్రవరి 9 ( రిపబ్లిక్ న్యూస్)** వీకర్ సెక్షన్ కాలనీ నాలుగు రోడ్ల కూడలి కృష్ణ సర్కిల్ నందు రోడ్డు మొత్తం ధ్వంసం అయిపోయి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం ప్రతినిధి బృందం అక్కడ పరిశీలించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు నగేష్, నగర నాయకులు శ్యామల మాట్లాడుతూ వీకర్ సెక్షన్ కాలనీ నాలుగు రోడ్ల కూడలి(కృష్ణ హెూటల్ సర్కిల్) లో రోడ్డు గుంటలు పడి ధ్వంసం అవ్వడం వల్ల అలాగే ఇరుకుగా ఉండడం వల్ల సాయంత్రం ఉదయం భారీగా వాహనాలు ప్రజలు రద్దీగా ఉండడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కావున కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి కూడలిని ఏర్పాటు చేయాలని రోడ్డు వెడల్పు చేసి ప్రమాదాల నుండి ప్రజలని కాపాడాలని డిమాండ్ చేశారు. స్థానిక కార్పొరేటరు, శాసనసభ్యుల దృష్టి కి తీసుకెళ్లినా పట్టించుకోలేదన ఆరోపించారు. వెంటనే స్పందించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో అనసూయ రహీమన్ జమ్మన్న గుర్రప్ప వలి బాషా తదితరులు పాల్గొన్నారు.ద

# ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శుల అబూబకర్ , సాయి ఉదయ్.





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర మహాసభ స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న కే.కే భవన్ లో నగర ఉపాధ్యక్షులు అబ్బు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మహాసభ సూచిక స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కలిగిన పతాకాన్ని ఎస్ఎఫ్ఐ నగర్ ఉపాధ్యక్షులు అబ్బు ఎగురవేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, కర్నూల్ నగర కార్యదర్శి సాయి ఉదయ్, ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా గర్ల్స్ కన్వీనర్ %ఖ%.సంయుక్తలి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య విధానాన్ని నాశనం చేసే విధంగా నూతన విద్యా విధానం -2020 అమలవుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే రకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకి సరైన సౌకర్యాలు లేని పరిస్థితుల్లో చదువులు నడుస్తున్నాయి. సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల జీవితాలు దుబ్బర పరిస్థితుల్లో ఉన్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు చదువుకోవాలంటే భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటి పరిస్థితులు చూసి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల వైపు తల్లిదండ్రులు పిల్లలను చదివించడం కోసం మొగ్గు చూపే పరిస్థితులు ఉన్నాయన్నారు. మహాసభలో నిర్ణయించిన కర్తవ్యాలను విద్యా వ్యవస్థని కాపాడుకోవడం కోసం విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహాసభలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ భాష సాహర్దిక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు యోగి, యువరాజ్, రాజు మునీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్ష కార్యదర్శులుగా అబూబకర్ , సాయి ఉదయ్ నగర ఉపాధ్యక్షులుగా ఆర్యన్, మల్లేష్, అంజి నగర సహాయ కార్యదర్శులుగా పృథ్వి, ఎలా కృష్ణ , ఆదిత్య నగర కమిటీ సభ్యులుగా 15 మంది ఎన్నికయ్యారు.

# జిల్లా కాంగ్రెస్ కె కె సి చైర్మన్ గా షేక్ యజాస్ అహ్మద్



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 09(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కాంగ్రెస్ అనార్గనైజ్డ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా చైర్మన్ షేక్ యజస్ అహ్మద్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కె కె సి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి నియమించడమయినది. అనంతరం యజస్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారికి మరియు రాష్ట్ర కేకేసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి మరియు కర్నూలు డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. యజాజ్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ కేకేసి డిపార్ట్ మెంట్ ను కర్నూలు జిల్లాలో బలోపేతం చేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా వైఎస్ షర్మిలా రెడ్డి ముఖ్యమంత్రిగా చేయడమే మా కర్తవమని సందర్భంగా ఎజాస్ అహ్మద్ హామీ ఇచ్చారు.

# నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి09(రిపబ్లిక్ న్యూస్)** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ కోరారు.

# బీ.తాండ్రపాడు గ్రామంలో ఇంటి స్థలాల కోసం పోరాటం



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు సమీపంలోని బీ. తాండ్రపాడు గ్రామంలో ఇండ్లు లేని పేదవారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని వారు ఆందోళన చేశారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలాలను కొందరు బయటి వ్యక్తులు అక్రమించుకున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు లక్ష్మన్న తెలిపారు. సర్వే నెంబర్ 344 భూమిలో దాదాపు పది ఎకరాల భూమి ఉందని ఈ భూమి అన్యాక్రాంతం కాకుండా అర్హులైన సొంత గ్రామస్థులకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరారు. అధికారులు స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఇంటి స్థలాల కోసం గత ఎనిమిది రోజుల నుంచి దీక్ష చేస్తున్నారు.

# ఫిబ్రవరి 22,23 తేదీల్లో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శిక్షణాశిబిరం

## విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ధర్మప్రసార్ కన్వీనర్ ఏ.వి.ప్రసాద్.

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 0 9 రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు జిల్లా విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కాలనిలో "కర్నూలు జిల్లా సమావేశం" జరిగింది.ఈసమావేశంలోవ ముఖ్య వక్త గా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర ధర్మప్రసార్ కన్వీనర్ ఏ.వీ.ప్రసాద్ మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ లో ఉన్న కార్యకర్తలందరికీ సమాజంలో హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటం కోసం ,ఆచరింపజేయటం కోసం ప్రతి కార్యకర్తకూ సంస్థ యొక్క విధివిధానాలను,సంస్థయొక్క ఉద్దేశ్యాలను సరియైన పద్ధతిలో అర్థం చేసుకోవడానికి తగిన "శిక్షణ" అవసరమనీ అందువల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం నుండి కార్యకర్తలను ఈనెల 22,23 తేదీల్లో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొని తగిన శిక్షణ పొంది తమ తమ నగరాల్లో, గ్రామాల్లోని హిందూ సమాజంలో సామాజిక,ధార్మికతను పెంచడానికి, కార్యకర్తలు గా తయారుచేయడానికి ఎంతో అవసరమని తెలియజేశారు,జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ జిల్లాలో రాబోయే "జిల్లా అభ్యాస వర్గ శిక్షణా శిబిరంకర్నూలు విశ్వ హిందూ పరిషత్ జిల్లా సేవా ప్రకల్పం "విజ్ఞాన పీఠం" అరక్షిత శిశు మందిరం జీ.పుల్లారెడ్డి నగర్, కర్నూలు నందు జరుగుతుందని దీనికొరకు జిల్లా సమితి సభ్యులు,ప్రఖంఢ సమితి సభ్యులు,గ్రామీణ ప్రఖంఢలలో గ్రామాలు నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సేవా కో కన్వీనర్ గురుమూర్తి,విభాగ్ బజరంగ్ కన్వీనర్ రాజేష్, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, కోశాధికారి శ్రీనివాస రెడ్డి, మాతృశక్తి కో కన్వీనర్ శ్రీమతి మాళిగి పావని, సేవా,సత్సంఘ కో కన్వీనర్లు కృష్ణపరమాత్మ,శేఖర్ గుప్త బజరంగ్ దళ్ కార్యకర్తలు శివ చామిరాజు, సురేష్,ప్రఖంఢ అధ్యక్షులు సర్వేష్ బాబు, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు బాబూరావు, ఓర్వకల్లు ఉపాధ్యక్షులు రమణారెడ్డి, కార్యదర్శులు కరణం సుధాకర్,ఉపేంద్ర నాయక్, జంపాల నవీన్, సహకార్యదర్శి సంఘ్ రామ్ బాబు , కోడుమూరు సహకార్యదర్శి రమేష్,ప్రఖంఢ బజరంగ్ దళ్ కార్యకర్తలు జే.పీ.సింగ్ , ఫణీంద్ర, మరియునూతన కార్యకర్తలకు బాధ్యతలు ఇవ్వడం జరిగింది.





# యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

- అట్టహాసంగా ప్రారంభమైన ఒకటవ రాష్ట్రస్థాయి యోగా ప్రీమియర్ లీగ్
- జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి.





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 09(రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి లు అన్నారు.ఆదివారం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పెద్దపాడు లోని వేదాన్ని పాఠశాల నందు ఒకటవ రాష్ట్ర స్థాయి యోగ ప్రీమియర్ లీగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా సాధన కోసం ప్రత్యేకంగా తరగతులను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చర్వతో ప్రపంచ వ్యాప్తంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రపంచానికి ఆరోగ్య సంపదను అందిస్తున్నామని



అన్నారు. అనంతరం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 13 సంవత్సరాల నుంచి యోగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వందమందికి పైగా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారని అన్నారు.ఈనెల 13 నుంచి 16 వరకు కేరళలో జరగబోయే 49వ జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.కల్లూరు ఏం.ఈ.ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను యోగ సాధన వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చదువుతోపాటు యోగాలో సాధన చేయిస్తే క్రమశిక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వేదాన్ని పాఠశాల కి రెస్పాండెంట్ పరమేష్, అనంతపూర్ జిల్లా యోగ సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జాతీయ యోగ సంఘం టెక్నికల్ అఫీషియల్స్ డాక్టర్ ముంతాజ్ బేగం,విజయ్ కుమార్,ఈశ్వర్ నాయుడు,జిల్లా సంఘం ప్రతినిధులు ఫయాజ్,పద్మలత, పోటీల నిర్వాహక అధ్యక్షుడు విద్యాసాగర్, వివిధ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానించిన ఈవో నాగప్రసాద్.



వెలుగోడు ఫిబ్రవరి 9 రిపబ్లిక్ న్యూస్
శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానము, ఓంకార క్షేత్రము జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక లను, ఆదివారం నాడు దేవస్థాన ఈవో నాగప్రసాద్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలలో పాల్గొనాలంటూ దేవస్థాన ఈవో, అర్చకులు మల్లికార్జున రావు లతో కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానం పలికారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్):-** ఓంకార క్షేత్రం మహా శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఆలయ అధికారులు అందజేశారు. ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ మండల టిడిపి నాయకులు కంచర్ల మనోహర్ చౌదరి, అల్లే ఈశ్వర్ రెడ్డి, అల్లే చేన్నారెడ్డి, అన్యం శంకర్ రెడ్డి, కాసిపేట మురళి రెడ్డి,అర్చకులు మల్లికార్జున రావుతో కలిసి ఎమ్మెల్యే స్వగృహం వేల్పనూరులో ఆహ్వాన పత్రికను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొని స్వామి, అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఆయనకు వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ఆలయ సిబ్బంది నాగరాజు తదితరులు ఉన్నారు.

# కరోనా వారియర్ ది గ్రేటెస్ట్ ఆర్.ఎం.పి డాక్టర్ జూటూరు షేక్.మహమ్మద్ ఖాసిం.

**పాములపాడు ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్):-**
పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామానికి చెందిన కరోనా వారియర్ ది గ్రేటెస్ట్ ఆర్ఎంపీ. డాక్టర్ షేక్.మొహమ్మద్ ఖాసిం గా ఇటీవల భానుముక్కల టర్నింగ్ వద్ద జరిగిన రెండు బైక్ యాక్సిడెంట్లలో తీవ్ర గాయాలైన ముగ్గురు వ్యక్తులకు, అమలాపురం దగ్గర జరిగిన యాక్సిడెంట్ లో 15 మందికి, హైదరాబాద్ నుండి ఆత్మకూరుకు వచ్చిన వారికి ఫుడ్ పాయిజన్ అయిన 20 మందికి, ఆత్మకూరులో జరిగిన ఇస్తిమాలో అనేక మందికి మరియు చాలా సందర్భాలలో అక్కడే ఉచిత వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందుతున్నాడు. జూటూరు గ్రామానికి చెందిన మొహమ్మద్ ఖాసిం పేదరిక కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ డాక్టర్ల దగ్గర మంచి శిక్షణ తీసుకొని బానుముక్కల గ్రామంలో క్లినిక్ పెట్టుకొని వైద్య సేవలు అందిస్తున్నాడు. ఇతడు క్లినిక్ లోనే వైద్య సేవలు అందించడమే కాకుండా, మండలంలోని జూటూరు, రుద్రవరం,



పాములపాడు, భానుముక్కల గ్రామాల వాళ్లు ఎప్పుడు ఫోన్ చేసినా కూడా ఇంటి వైద్యం అందించడంలో ముందుంటాడు. కరోనా సమయంలో బానుముక్కల గ్రామ ప్రజలు ఈ మహమ్మద్ ఖాసింకు గ్రామంలోనికి రానీయలేదు, అయినా కూడా కరోనా వ్యాధికి భయపడకుండా చిన్నపిల్లలు మొదలుకొని, వయోవృద్ధుల వరకు ఇంటింటికి వెళ్లి మంచి వైద్య సేవలు అందించి, కరోనా వారియర్స్ గా ఎవరు కూడా భయపడవద్దు నేనున్నానని ధైర్యం చెప్పాడు. ఈ విధంగా రాత్రి,పగలు రోగులకు వైద్య సేవలు అందించిన గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. ఇతడు మండలంలో మంచి వైద్య సేవలు అందించడమే కాకుండా, ఆపరేషన్లు అవసరమయ్యే పేషంట్లందరినీ కర్నూలులోని ఆరోగ్యశ్రీ పథకం వర్తించే ప్రైవేట్ వైద్యశాలలకు తీసుకెళ్లి, వైద్యం చేయించి, డిశ్చార్జి అయ్యే ముందు పేషెంట్లకు మందుల ఖర్చుల కొరకు కొంత అమౌంట్ ని కూడా హాస్పిటల్ నుండి ఇప్పిస్తాడు. గ్రామాల్లో కూడా ప్రజలకు వైద్యం చేసిన తర్వాత వాళ్లు డబ్బులు ఇస్తే తీసుకుంటాడు, ఇవ్వలేని పేద వాళ్ళు ఉంటే డబ్బులు తీసుకోడు. ఈ విధంగా ఆర్ఎంపీ డాక్టర్లకు మొహమ్మద్ ఖాసిం ఆదర్శవంతంగా వైద్య పరంగా మంచి సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## సుండిపెంట ఐటీడీఏ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక
## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్):-**
నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మొదటి సమావేశానికి హాజరైన అధికారులు నేటి ఉదయం 10.30 గంటలకు సుండిపెంటలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%xణూ%కి సంబంధించినది) కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీశైల దేవస్థాన కమాండ్ కంట్రోల్ రూంలో శివరాత్రి మహోత్సవాల నిర్వహణపై మంత్రుల బృందం సమక్షించే కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. మిగిలిన అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.
అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# చేపలకు ఆహారంగా చికెన్ వ్యర్థాలు ?

చికెన్ కొట్టు నుంచి వ్యర్థాలు సేకరించి
ప్రతీ రోజు తరలిస్తున్న వైనం
చికెన్ వ్యర్థాలకు పెరిగిన గిరాకీ
పట్టించుకోని మత్స్యశాఖ అధికారులు
బండి ఆత్మకూరు టు వెలుగోడు,గిద్దలూరు,
ప్రకాశం జిల్లాలకు తరలింపు



చికెన్ వ్యర్థాలను మినీ వాహనాల ద్వారా తరలిస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్ ):-** చెత్తలో పారవేసే చికెన్ వ్యర్థాలకు ఈ మధ్యకాలంలో భలే గిరాకీ పెరిగింది. ఎందుకంటే చికెన్ వ్యర్థాలను బండి ఆత్మకూరు మండలం నుంచి వేరే ప్రాంతాలకు తరలించి చేపల చెరువుల్లో చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రతి రోజు బండి ఆత్మకూరు మండలంలోని సంత జుటూరు, బండి ఆత్మకూరు, ఏ.కోడూరు, పార్నపల్లి తదితర గ్రామాల్లోని చికెన్ కొట్టుల నుంచి చికెన్ వ్యర్థాలను కొనుగోలు చేసి వాటిని డ్రమ్ముల్లో సేకరించి మినీ వాహనాల ద్వారా వెలుగోడు, గిద్దలూరు, ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. వ్యర్థాల సేకరణ కోసం కొందరు యువకులు నిత్యం వాహనాలతో తిరుగుతూనే ఉంటారు. కాగా వెలుగోడు మండల పరిధిలోని వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలోనీ కొందరు వ్యక్తులు చేపల చెరువు ఏర్పాటు చేసుకొని వాటిలో గుట్టుగా చేపల పెంపకం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే చేపల పెంపకంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన చికెన్ వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నట్లు సమాచారం. చికెన్ కోట్ల నుంచి సేకరించిన చికెన్ వ్యర్థాలను పిండిగా తయారు చేసి చేపలకు ఆహారంగా వేస్తారని తెలుస్తోంది. అయితే చికెన్ వ్యర్థాలు చేపలకు ఆహారంగా వినియోగించడం వల్ల ప్రజారోగ్యానికి భంగం కలిగే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా అక్రమార్కులు కేవలం వారి సంపదే ధ్యేయంగా చికెన్ వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. చికెన్ వ్యర్థాలతో పెరిగిన చేపలు తింటే క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరిస్తున్నప్పటికీ వారు అవేమీ పట్టించు కోవడం లేదనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ అక్రమార్కులు కేవలం వారి ఆదాయమే లక్ష్యంగా చేసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అయితే వీటిని నియంత్రించాల్సిన మత్స్యశాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదనీ విమర్శలు లేకపోలేదు. మత్స్యశాఖ అధికారులపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధికారులు మాకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడంతో చికెన్ వ్యర్థాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా యదేచ్చగా సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చికెన్ వ్యర్థాలతో చేపల పెంపకం యజమానులు పై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

**నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది: డాక్టర్ రవి కృష్ణ**

**జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలు**


జిల్లాస్థాయి చదరంగం పోటీ విజేతలతో నిర్వాహకులు, అతిథులు

నంద్యాల ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు ప్రముఖ ఎముకలు కీళ్ల నిపుణులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, టోర్నమెంట్ స్పాన్సరర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అంకితభావం,క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,నంద్యాల పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ పద్మనాభరెడ్డి, గవర్నమెంట్ డైరెక్టర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, కోశాధికారి నాగ శ్రీనిష్,నేషనల్ ఆర్బిటర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు జయంత్, శివుడు, ఓబులేసు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:**
పురుషుల విభాగంలో హర్షవర్ధనాచారి, మణికుమార్ నిఖిలేష్, నీలేస్ వరస స్థానాలు సాధించగా,మహిళల విభాగంలో దీక్ష శ్రీ,శాలిని,సాయి అక్షర, ఉమాదేవి మొదటి నాలుగు స్థానాలలో విజేతలుగా నిలిచారు.
వివిధ అకాడమీలు,పాఠశాలల నుండి భానుతేజ రెడ్డి,హరిప్రియ,తనీష్,మోక్షజ్ఞ నాయక్,సుమంత్,విజయ్,హర్షిత్,లక్ష్మీ చైతన్య రెడ్డి విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు

## జిల్లా పోలీసు శాఖలో కొనసాగుతున్న ఐకమత్య క్రీడా పోటీలు

**మైదానంలో సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు**

**బౌలింగ్, బ్యాటింగ్ , ఫీల్డింగ్ లలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు ఉద్యోగులలో మధ్య ఐకమత్యానికి క్రీడాలే ప్రతీకగా నిలవాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ప్రారంభించారు. ఆదివారం వెంకటేశ్వరపురం వద్దగల ఎస్.డియర్. స్కూల్ గ్రౌండ్ నందు ఆళ్లగడ్డ, డోన్, సబ్ డివిజన్ల మధ్య, మినిస్టీరియల్ స్టాఫ్, జిల్లా సాయుధ బలగాల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని గ్రౌండ్ నందు సిబ్బందితో పాటు బౌలింగ్, బ్యాటింగ్, ఫిల్లింగ్ చేస్తూ పోలీస్ సిబ్బందిలో ఉత్సాహం కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్ మొదలగు గేమ్ లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ఈ ఐకమత్య క్రీడా పోటీలలో ఆళ్లగడ్డ ,నంద్యాల ,ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్లకు చెందిన పోలీసులు సిబ్బంది, జిల్లా సాయుధ బలగాల సిబ్బంది , హోంగార్డ్స్ తదితర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడా పోటీలలో వివిధ పోలీసు జట్లు ఎంతో ఉల్లాసంగా, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీ పడడం వలన సిబ్బందిలో ఉన్నటువంటి పని ఒత్తిడి తగ్గి మానసిక వికాసం కలగడమే కాకుండా, విధులను అంకితభావంతో నిర్వహించడం జరుగుతుందని, శరీర దృఢత్వం ఏర్పడడం జరుగుతుంది జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మరికొందరు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్.

**-మంచి పౌరులుగా సమాజంలో మెలగాలి.**





**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# కర్ర సామే నన్ను ప్రోత్సహించింది

**మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్**




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్) 50 ఏళ్ల క్రితం నాటి కర్రసాము శిక్షణతోనే నేను ఈరోజు ధైర్యంగా ముందుకు వెళుతున్నానని మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక దామోదరం మున్సిపల్ హై స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సిలంబం (కర్ర సాము) పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాత ముత్తాతల నుంచి కర్రసాము పై మక్కువతో ఐదు సంవత్సరాల పిల్లలకే నేర్పించడంతో ఆరోగ్యంతో పాటు ధైర్య సాహసాలు అలబడేటివిని ఆయన గుర్తు చేశారు. నాటి సిలిండర్ ధైర్య సాహసమే నన్ను ముందుకు నడిపిస్తుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు మంచి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండి ఆదర్శంగా నిలవాలని ఆయన చిన్నారులను కోరారు. తల్లిదండ్రులు కష్టపడి తినని తినక పోనీ పిల్లలను తీర్చిదిద్దాలని తపన మక్కువ ఉంటుందని ఆయన అన్నారు. వారి ఆశలను అడియాశలు చేయక నడుచుకోవాలని చిన్నారులకు సూచించారు. అనంతరం ఐదు సంవత్సరాల పిల్లలు ప్రాక్టీస్ వచ్చిన సందర్భంగా వారిని ప్రోత్సహిస్తూ నగదు బహుమతిని అందజేసి అలాగే తల్లిదండ్రులు సిగరెట్లు మానివేయాలని ఒత్తిడి చావాలని పిల్లలకు మరో ఐదు మందికి ప్రోత్సాహ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా శిలంబం అసోసియేషన్ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా పిఆర్టీయు ఆవిర్భావ దినోత్సవం



నంద్యాల ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్):- పి ఆర్ టి యు నంద్యాల జిల్లా శాఖ అధ్వర్యంలో పి ఆర్ టి యు 53వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి, పి ఆర్ టి యు జిల్లా అద్యక్షుడు వై. రామపక్కి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైష్ణవ.కరుణానిధి మూర్తి ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని ఆనందంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఉపాధ్యాయుల కోసం ఉపాధ్యాయుల కోసం స్థాపించిన సంఘం పి ఆర్ టి యు అని అది గతంలో పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ సంఘం గా ఆవిర్భవించి అనంతరం అందరూ ఉపాధ్యాయులు మెప్పు పొంది ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ గా రూపాంతరం చెంది, ఉమ్మడి ఆంధ్ర 5 ఎమ్మెల్సీ లను గెలిపించుకున్న మొనగాడు సంఘం గా పిలవబడింది.ఉపాధ్యాయుల కోసం ఆనేక జీవో లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు పెన్షన్, 010 పద్దు కింద నెలవారీ వేతనం, సెలవులు, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గెజిటెడ్ హెుదా, డి డి ఓ అధికారాలు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా జేఎల్, ఎంఈఓ, డివైఈవో పదోన్నతులువైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ని పిఆర్టియు సమావేశానికి పిలిచి వారి చేతుల మీదుగా ఉపాధ్యాయుల అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ తో 1.7 లక్షల మంది ఉపాధ్యాయులకు లబ్ధి,నారా చంద్రబాబు నాయుడు ని పి ఆర్ టి యు సమావేశాలకు అతిథిగా పిలిచి మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, 398/- స్పెషల్ టీచర్స్ కు నొషనల్ ఇంక్రిమెంట్కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానం రద్దు పి ఆర్ టి యు ద్వారా సాధ్యం అయ్యిందని తెలిపారు.అదేవిధంగా మహిళలకు 180 రోజుల శిశు సంరక్షణ సెలవులు పి ఆర్ టి యు సాధించిన విజయలుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్. చాంద్ భాష,



కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్ వి.కృష్ణా రెడ్డి, నంద్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ భాస్కర్ రెడ్డి, గౌరవ అధ్యకుడు భార్గవ రామయ్య, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ధనుంజయ, వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, విజయ్ రావు, పి. రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ ఇబ్రహీం, రాంపుల్లా రెడ్డి, రవీంద్ర రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నూర్ మొహమ్మద్, కె.హుస్సేన్ సాహెబ్, ఎస్వీ రామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయవంతమైన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు

**నందమూరి తారక రామారావు చిత్రం వేయడంపై పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ.**

**జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.ఆర్ గోవిందరెడ్డి స్మారక పోటీలు**

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంబగిరి రాజు స్మారక పురస్కారాలు**

**ప్రథమ బహుమతి రెండు గ్రాముల బంగారు పతకం**

**ద్వితీయ, తృతీయ బహుమతులుగా బంగారు పూత వెండి పతకాలు**

నంద్యాల ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :

జాతీయ ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీత స్వర్గీయ ఎం.ఆర్. గోవిందరెడ్డి స్మారకార్థం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ చిత్రకళాకారుడు కంబగిరి రాజు స్మారక జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. గోవిందరెడ్డి ఏర్పాటుచేసిన మూల నిధి పై వచ్చే వడ్డీతో నిర్వాహక కమిటీ సభ్యులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిత్తలూరి రాంప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ కళారత్న పురస్కార గ్రహీత చింతలపల్లి కోటేష్ ల నిర్వహణలో ప్రతి ఏటా గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ చిత్రలేఖన పోటీలు ఈ సంవత్సరం స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటాన్ని వేయడంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలో జిల్లా నలుమూలల నుండి 165 మంది బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని కుంచెలతో తీర్చిదిద్ది,రంగులు వేశారు.

పోటీ అనంతరం కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, గ్రీన్ సొసైటీ అధ్యక్షులు శ్రీనిధి రఘువీర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల ఏవో ప్రగతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటాన్ని వేయటంలో బాలలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలలు ఎన్టీఆర్ ముఖచిత్రాన్ని అద్భుతంగా బొమ్మలు వేశారని ప్రశంసించారు. గోవిందరెడ్డి చిత్ర కళను ప్రోత్సహించడానికి రెండు లక్షల రూపాయలతో మూల నిధి ఏర్పాటు చేయడం ఆయన కళాభిరుచికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. చిత్రలేఖనం అతి పురాతనమైన కళలలో ఒకటి అని, రాతి యుగం లో గుహలలో ఆదిమానవుడు బొమ్మలు వేయడం దగ్గర నుండి చిత్రలేఖనం అనేక రూపాలుగా విశ్వవ్యాప్తంగా విస్తరించిందన్నారు. రాజా రవి వర్మ, దామెర్ల రామారావు, నందలాల్ బోస్, దేవి ప్రసాద్ రాయ చౌదరి, బాపు తదితరులు భారతీయ చిత్ర కళ ను విశ్వవ్యాప్తం చేశారన్నారు.

ఈ సందర్భంగా చిత్రలేఖన కళకు విశేష కృషి చేసిన విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిత్రలేఖన ఉపాధ్యాయులు పత్తి రంగనాథ్ లను నిర్వాహకులు సత్కరించారు. బహుమతి ప్రధానోత్సవం ముందు ప్రముఖ గాయకులు ప్రభాకర్, కళ్యాణి పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. పాల్గొన్న వారందరికీ శ్రీనిధి రఘువీర్ భోజన వసతి ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిత్తలూరి రాంప్రసాద్, చింతలపల్లి కోటేష్ లతో పాటు రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి,శ్రీనిధి రఘువీర్, సిద్ధాంతి శశి భూషణ్ శర్మ, ప్రముఖ గాయకుడు ప్రభాకర్,గాయకురాలు కళ్యాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి ,విశ్రాంత తెలుగు అధ్యాపకులు భాస్కర రెడ్డి, డ్రాయింగ్ మాస్టర్లు, వెంకటేశ్వర రాజు, వెంకటేశ్వర్లు,రంగనాథ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



**నందమూరి తారక రామారావు చిత్ర పటం వేయడంలో నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల విజేతలతో నిర్వాహకులు, అతిధులు**

**బహుమతి విజేతలు:**

పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రథమ బహుమతిగా 20వేల రూపాయలతో చేయించిన రెండు గ్రాముల బంగారు పతకం గురు రాఘవ కార్తీక్ అందుకోగా,ద్వితీయ బహుమతి సాధించిన గణేష్ బంగారు పూత పూసిన 20 గ్రాముల వెండి పతకం, తృతీయ బహుమతిగా రాగ చైత్ర బంగారు పూత పూసిన 10 గ్రాముల వెండి పతకం అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో లిఖిత్,కావ్య శ్రీ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి వెండి పతకాలను అందుకున్నారు.

**10 ప్రత్యేక జూరీ బహుమతులు అందుకున్న వారు:** సాహిత్, నిత్యశ్రీ, కార్తీక్, ఆది రేవంత రెడ్డి, విరాట్, అఖిల్ తేజ,జగత్ యాదవ్, రవితేజ, అస్మిత, భానుతేజ.

# పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించండి

**సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 2,279 మంది విద్యార్థులు**

**ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి**

**సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 09, రిపబ్లిక్ న్యూస్ :-** సంక్షేమ వసతి గృహాలలో వుంటూ పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 2,279 విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను అందజేస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్ బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, స్కేల్ తదితర మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ఉద్బోధించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 2,279 విద్యార్థినీ విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే



సాధించలేనిది ఏదీ లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతతో పాసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి

**పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు**

హైదరాబాద్ ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్) :చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై ఇంటిపై దాడికి పాల్పడ్డారు. వీర రాఘవ రెడ్డి అనే వ్యక్తి 20 మందితో కలిసి వచ్చి దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి తన అనుచరులతో కలిసి విచక్షణ హంగామా చేశాడు వీర రాఘవరెడ్డి. దీంతో ఈ ఘటనపై అర్చకులు రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు









ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో నిందితుడు వీర రాఘవరెడ్డిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మూడు రోజుల క్రితం తెల్లవారు జామున వీర రాఘవరెడ్డి అనుచరులు అర్చకులు ఇంట్లోకి చొరబడ్డారు.అంతేకాకుండా.. రంగరాజన్‌పై దూషిస్తూ హల్చల్ చేశారు. కాగా ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం కొంతమంది వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు రంగరాజన్ నిరాకరించారు. రామరాజ్యం పేరుతో వచ్చిన వ్యక్తుల మాట నిరాకరించినందుకు తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని, తనపైనా దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు పరోక్షంగా వారికి సహకరించిన వ్యక్తులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వీర రాఘవ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఆప్ కొత్త ఎమ్మెల్యేలతో కేజ్రీ భేటీ

**ప్రజల కోసం పాటుపడాలని వినతి**



న్యూఢిల్లీ ఫిబ్రవరి 9( రిపబ్లిక్ న్యూస్)_: :

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలో అధికారం కోల్పోయిన మరునాడు ఆదివారం పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ నగరంలోని తన ఫిరోజ్‌షారోడ్ నివాసంలో కొత్తగా ఎన్నికైన 22 మంది ఎంఎల్ఎలతో సమావేశమయ్యారు. ప్రజల కోసం పని చేయవలసిందిగా వారిని ఆయన కోరారు. పదవీ విరమణ చేసిన ముఖ్యమంత్రి, 22 మంది ఆప్ ఎంఎల్ఎలలో ఒకరైన ఆతిశీ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుందని, కాషాయ పార్టీ తన వాగ్దానాలు అమలు చేసేలా చూస్తుందని చెప్పారు.ప్రజలకు సేవ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎలను కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆమె తెలిపారు. 'ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుంది, బిజెపి వాగ్దానం చేసినట్లు మార్చి 8 లోగా మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా, ప్రజలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా, వారికి ఇతర సౌకర్యాలు కొనసాగించేలా ఆప్ చూస్తుంది' అని ఆతిశీ చెప్పారు.ఆప్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల్లో కల్పించిన సౌకర్యాలను, ఉచిత సేవలను బిజెపి ఆపకుండా ఎంఎల్ఎలు చూస్తారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఆప్ శాసనసభా పక్షం సమావేశంలో ప్రతిపక్ష నాయకుని నామినేట్ చేయగలమని ఆతిశీ తెలియజేశారు. ఆప్ ఒక దశాబ్దం తరువాత అధికారం కోల్పోగా బిజెపి 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లతో సుమారు 27 ఏళ్ల తరువాత అధికారంలోకి తిరిగి వచ్చింది.

# ఉండవల్లి వైసీపీలోకి...?

**ఫిబ్రవరి 09, రిపబ్లిక్ న్యూస్ :-**

అటువంటి ఉండవల్లి 2014లో రాష్ట్ర విభజనను వ్యతిరేకించారు. ఆ తరువాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఆయన రాజకీయాల నుంచి దూరం అయినా రాజకీయ విశ్లేషకుడిగా తన అభిప్రాయాలను ఎప్పటికపుడు వెల్లడిస్తూనే ఉంటారు. మీడియా ముందుకు వచ్చి ఉండవల్లి మాట్లాడారు అంటే వినే వారు చాలా మంది ఉంటారు. ఆయన ఏ విషయాల గురించి చెబుతారో ఎవరిని విమర్శిస్తారో అన్న చర్చ ఎపుడూ ఉంటూనే ఉంటుంది.ఇదంతా ఎందుకు అంటే తాజాగా ఒక విషయం ప్రచారం అవుతోంది. ఉండవల్లి అరుణ్ కుమార్ వైసీపీలో చేరుతారు అని. ఆయన తొందరలోనే జగన్ పార్టీలోకి వస్తారని తనదైన రెండవ ఇన్నింగ్స్ ని అలా స్టార్ట్ చేస్తారు అని. దానికి ప్రాతిపదిక ఏమిటి అంటే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాకే శైలజానాథ్ వైసీపీ తీర్థం పుచ్చుకోవడం.అంతే కాదు ఆయన ఇంకా చాలా మంది కాంగ్రెస్ నాయకులు వైసీపీలో చేరుతారు అని చెప్పడంతో చాలా పేర్లు అయితే ప్రచారంలోకి వచ్చాయి. వారందరి సంగతి పక్కన పెడితే వైఎస్సార్ కి ఆంతరంగికుడిగా ఉన్న ఉండవల్లి వైసీపీకి అండగా ఉండేందుకు ఈ వైపునకు వస్తున్నారా అన్నదే చర్చగా ఉంది. ఉండవల్లి ఇపుడు రాజకీయంగా యాక్టివ్ గా లేరు. ఆయన వద్దు అనుకున్న రంగం కూడా ఇదే.

పైగా ఏడు పదుల వయసులో ఉన్న ఆయన ఇపుడు కొత్తగా వేరే రాజకీయ పార్టీలో చేరి ఏమి చేస్తారు అన్నది మరో చర్చ. ఉండవల్లి వైఖరి చూస్తే ఆయనది పూర్తిగా స్వతంత్ర్య స్వభావం. ఆయన తనకు తోచినది



చేస్తారు. అలాగే ఉంటారు, అదే మాట్లాడుతారు. వైసీపీలో అయితే ఆయన ఉండగలరా ఇమడగలరా అన్నది ఒక చర్చ.

ఇక వైసీపీ అధినాయకత్వం తమ మాట వినే వారినే తీసుకుంటుందని అంటారు. అలా జరగని నాడు ఎంతటి బిగ్ షాట్ ని అయినా పక్కన తీసి పెడుతుందని కూడా చెబుతారు. మరి ఉండవల్లి వైసీపీ అంటే ఈ విషయాలు అన్నీ ఉంటాయి. అందుకే ఈ ప్రచారంలో నిజాలు ఎంత అన్నది చర్చకు వస్తోంది. ఉండవల్లి వైసీపీలో చేరడానికి కొన్ని కారణాలు ఉన్నాయని మరో ప్రచారం సాగుతోంది. దేశంలో కాంగ్రెస్ మళ్ళీ పుంజుకోవాలని భావించే వారిలో ఉండవల్లి ఒకరు. ఏపీలో చూస్తే కాంగ్రెస్ పుంజుకోవడం అన్నది ఇప్పట్లో జరగదు. అందువల్ల అదే భావజాలం ఉన్న వైసీపీ పుంజుకున్నా ఫ్యూచర్ లో కాంగ్రెస్ కి కలసి వస్తుందన్న ముందస్తు ఆలోచనలతో అయినా ఆయన వైసీపీకి మద్దతుగా ఉంటారు అన్నది ఒక చర్చ. అంతే కాదు తన ప్రియతమ నేస్తం వైఎస్సార్ కుమారుడు జగన్ ఎన్నడూ లేనంతగా కష్టాలలో ఉన్నారని అందువల్ల ఆయనకు ఈ కీలక సమయంలో అండగా నిలవాలని ఉండవల్లి భావిస్తున్నారు అన్నది కూడా ప్రచారమే. మరి ఇది నిజమవుతుందా లేదా అంటే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. అలాగని అన్నీ కూడా జరుగుతాయని అనుకోవడానికి లేదు. సో వెయిట్ అండ్ సీ.

# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. "శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.



# ఓటీటీలో కిచ్చా సుదీప్ లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్

రక్త చరిత్ర-1,2 సినిమాలతో మొదటిసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడు కిచ్చా సుదీప్. ఆ తర్వాత రాజమౌళి ఈగ సినిమాతో టాలీవుడ్ లోనూ ఫేమస్ అయిపోయాడు. ప్రభాస్ బాహుబలి, చిరంజీవి సైరా నరసింహారెడ్డి సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించి తెలుగు ఆడియెన్స్ కు చేరువైపోయాడీ స్టార్ హీరో. అందుకే తన కన్నడ సినిమాలను కూడా డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు సుదీప్. అలా రిలీజ్ చేసిన విక్రాంత్ రోణ తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇదే క్రమంలో కిచ్చా సుదీప్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్. విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య, ఉగ్రం మంజు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గత ఏడాది డిసెంబరు 27న కన్నడతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మ్యాక్స్ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. సుదీప్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మ్యాక్స్ ఆడియెన్స్ ను బాగా మెప్పించింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. థియేటర్లలో ఆడియెన్స్ ను మెప్పించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మ్యాక్స్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. తాజాగా సుదీప్ సినిమా ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మ్యాక్స సినిమా స్ట్రీమింగ్ రానుంది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జీ5 బదులిస్తూ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మ్యాక్స్ మూవీ స్ట్రీమింగ్ కానుందని తెలుస్తోంది.



# ఎన్టీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్త్రీ 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఐటమ్ సాంగ్‌కు గ్రీన్ ఇచ్చేసిందట. చిత్రపరిశ్రమలో భారీ క్రేజ్ ఉన్న ఆమెకు ఐటమ్ సాంగ్స్‌లో నటించమని ఇప్పటికే భారీ ఆఫర్స్ వచ్చాయి. కానీ, ఆమె సున్నితంగానే వాటికి నో చెప్పింది. అయితే.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ బాలీవుడ్ మూవీ వార్2లో ఆమె స్టెప్పులు వేయనుందని తెలుస్తోంది. 'సాహో'తో తెలుగు వారికి పరిచయమైన శ్రద్ధా కపూర్‌కు టాలీవుడ్‌లో కూడా భారీగానే అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె మంచి డ్యాన్సర్ కూడా.. అయితే, 'పుష్ప2'లో ప్రత్యేక పాట కోసం చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆమె నో చెప్పారని కూడ వార్తలు వచ్చాయి. ఫైనల్‌గా ఆ ఛాన్స్ శ్రీలీల దక్కించుకుంది. ఇప్పుడు వార్2 సినిమాలో శ్రద్ధా కపూర్ ఒక ఐటమ్ సాంగ్‌లో కనిపించనుందని గట్టిగానే వినిపిస్తుంది. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్‌గా జరుగుతోంది.

అల్లు అర్జున్ పుష్ప2 చిత్రానికి నో చెప్పిన శ్రద్ధా కపూర్.. ఎన్టీఆర్, హృతిక్‌తో కలిసి స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సినీప్రియుల్ని ఉర్రూతలూగించేలా ఆ సాంగ్ ఉంటుందని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉందని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## రెండు రోజులకు 'తండేల్' కలెక్షన్స్..

# బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే

బాక్సాఫీస్ వద్ద తండేల్ రెండో రోజు కూడా భారీ కలెక్షన్స్ సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం ఉండనుందని బాక్సాఫీస్ లెక్కలు చెబుతున్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌కు దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తోడైతే ఎలా ఉంటుందో తండేల్ విజయం చూపుతుంది. నాగచైతన్య, సాయి పల్లవి జోడిపై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు రూ. 21.27 కోట్లు రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం వీకెండ్ కావడంతో బాక్సాఫీస్ వద్ద తండేల్ దెబ్బ బలంగానే పడింది. రెండురోజులకు గాను రూ. 41.20 కోట్లు రాబట్టింది. ఇంకా ఆదివారం సెలవు రోజు ఉంది కాబట్టి సులువుగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు, అల్లు అరవింద్ ఈ మూవీని నిర్మించారు. సినిమా విడుదలకు ముందే తండేల్ పాటలు, డైలాగులతో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. సినిమా బాగుందని పాజిటివ్ టాక్ రావడంతో టికెట్ల బుకింగ్‌లో వేగం పెరిగింది.



# రెండు దశాబ్దాలుగా అటకెక్కిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణం

- నీటి మూటలుగా మారిన నేతల హామీలు
- ప్రభుత్వాలు మారినా ఫలితం శూన్యం
- మురికి కూపాలుగా శివారు కాలనీలు

కర్నూలు బ్యూరో ఫిబ్రవరి 9 (రిపబ్లిక్ న్యూస్ )



**కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం గత 23 ఏండ్లు గా నిర్మాణానికి నోచుకోకుండా అట కెక్కింది. గత రెండు దశాబ్దాలకు పైగా నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు. నిధులు లేని కారణంగా నిర్మాణానికి నోచుకోవడం లేదు అని అధికారులు చెబుతున్నారు కర్నూలు నగరం మున్సిపాలిటీ నుండి 1995 సంవత్సరంలో నగర పాలక సంస్థగా రూపాంతరం చెందింది. అప్పట్లో ఈ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. ప్రతిపాదనలు బుట్ట దాఖలా అయ్యాయి తప్ప ఏ ముఖ్య మంత్రి కూడ నిధులు మంజూరు చేయలేదు అన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ సమస్య పరిస్కారం కావడం లేదు.**

నగర పరిధిలో 385 చదరపు కిలోమీటర్ల మేర మురుగు కాలువలు ఉన్నాయి. చిన్న కాలువల కారణంగా మురుగు నీరంతా రోడ్డు పైకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన నగర ప్రజల కల మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల సమయంలో నాయకులు వారి పబ్బం గడుపుకునేందుకు ఓట్ల కోసం మాత్రం కనిపించే నాయకుకులు గెలిచిన తరువాత సమస్యలు ఏ మాత్రం పట్టించు కున్న దాఖలాలు కనిపించక పోవడంతో శివారు కాలానీల ప్రజలు మురికి కూపంలో మగ్గిపోతున్నారు. ప్రభుత్యాలు మారుతున్న ఫలితం శూన్యం అని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యే లు మంత్రులు గా ఉన్నారు. ఇందులో ఎమ్మిగనూరు నుండి బీవీ మోహనరెడ్డి, నంద్యాల నుండి ఫరూక్ మునిసిపల్ శాఖ మంత్రులుగా పనిచేశారు. అప్పట్లో నేతలు ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయన్న విమర్శలు ఉన్నాయి. పాత నగరంలో బ్రిటీష్ కాలం నాటి కాలువలు ఉన్న కారణంగా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బంది అంత ఇంత కాదు. ఇరుకు వీదుల్లో చిన్న కాలువలతో పడుతున్న ఇబ్బంది గురించి ఎన్ని సార్లు అధికారులకు, నాయకులకు వినతి చేసుకున్న పట్టించుకునే నాథుడే లేడు. గత 23 సంవత్సరాల నుండి ఎదురు చూపులే మిగియాలి. ప్రస్తుతం నగర విస్తీర్ణం కూడా బాగా పెరిగింది. జనాభా కూడ పెరిగింది. ప్రస్తుతం నగర విస్తీర్ణం 116.75 చదరపు కిలో మీటర్లు గా ఉంది. గతంలో 3.42 లక్షల జనాభా ఉండేది. ప్రస్తుతం 6.50 లక్షలకు చేరుకుంది. పెరిగిన జనాభా కు అనుగుణంగా వార్డులు కూడా పెరిగాయి. మురుగు కాలువలను మాత్రం అభివృద్ధి చేయలేక పోయారన్న విమర్శలు ఉన్నాయి. మున్సిపాలిటీ లో 1995లో మొదటి మేయర్ బంగి అనంతయ్య ఉన్నప్పుడు 33 వార్డులు ఉండేవి. ప్రస్తుతం బీ వై రామయ్య మేయర్ గా ఉన్నారు. నగరంలో 52 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో కూడా ప్రజలు కాలువలు సరిగా లేక ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా శివారు కాలనీల మీద అధికారులు, పాలక వర్గం దృష్టి పెట్టి అభి వృద్ధి పనులు చేయాలనీ కోరుతున్నారు. 23 సంవత్సరాల క్రితం అంత టెక్నాలజీ లేదు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పెరిగింది. ఆధునిక మైన మీసినరి ఉంది. భూమి లోపల ఉన్న రాతిని ప్రమాదం లేకుండా ఎలాంటి పేలుడు లేకుండ ప్రజలు నష్ట పోకుండా తొలగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## రూ. 120 కోట్ల తో 2004 లో ప్రతిపాదనలు

మురుగు కాలువ వ్యవస్థ ను ఆధునీకరిచేందుకు నగరంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని 2004 లో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. ఇప్పటికే ముగ్గురు మేయర్ లు మారిపోయారు. నాలుగవ మేయర్ గా బి వై రామయ్య ప్రస్తుతం ఉన్నారు. ఐతే ఏ ఒక్కరి వల్ల సమస్య పరిస్కారం కాలేదు. జిల్లా కు చెందిన ఎమ్మెల్యే లు గతం లో మంత్రులుగా ఉన్నారు. వీరు కూడా ఈ విషయం గురించి అంతగా పట్టించు కోలేదన్న విమర్శలు ఉన్నాయి. 20 ఏండ్ల క్రితం ఈ నిర్మాణానికి 120 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అప్పట్లో ఆ నిధులు కూడా తీసుకు రాలేక పోయారు అన్న విమర్శలు ఉన్నాయి. కాగా ప్రస్తుతం దాదాపు 1000 కోట్లు ఖర్చు పెడితే తప్ప ఈ నిర్మాణం పూర్తి కాదని నిపుణులు చెబుతున్నారు.

## మురికి కూపంగా కేసీ కెనాల్

నగరంలో మురుగు నీరు మల్లించేందుకు ఎక్కడ అవకాశం లేక పోవడంతో కేసీ కెనాల్ లోకి వెళుతున్నాయి. దీంతో కర్నూలు కడప కాలువ మురికి కుపంగా మారిపోయింది. అంతే కాకుండ నగరంలోని మురుగు నీరంతా హంద్రీ, తుంగ భద్ర నది లో కలుస్తున్నాయి. పుష్కరాల సమయం లోకూడా భక్తులకు ఈ మురుగు కలిసిన నీటి లోనే పవిత్ర స్నానం చెయ్యాలిసిన గతి పడుతుంది. నగర ప్రజల తాగునీ రు అందించేందుకు నగర పాలక సంస్థ అధికారులు కేసీ కెనాల్ నీటినే తాగు మునిసిపల్ అధికారులు తప్పని సరి పరిస్థితుల్లో వినియోగిస్తున్నారు. తుంగ భద్ర నది నీటిని కూడా వినియోగిస్తున్నారు. ఈ మురుగు నీరు ప్రధానంగా నగరంలోని సుద్ద వాగు నుండి బయటకు వస్తుంది. దీంతో ఆ చుట్టు పక్కల కొన్ని కాలనీలకు ఇబ్బంది కరంగా మారింది. ఈ వాగు లోని మురుగు నీరు లక్ష్మి నగర్, ఆరోరానగర్, బి క్యాంపు కాలనీలతో పాటు శివారు కాలనీల ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది.



## ఆరు గ్రామ పంచాయతీలు విలీనం

నగర పరిధి విస్తరించేందుకు మునగాలపాడు, లక్ష్మీ పురం, మామిడాలపాడు, స్టాంటాన్ పురం, పెద్దపాడు, బస్తిపాడు గ్రామ పంచాయతీలను నగర పాలక సంస్థలో విలీనం చేశారు. పరిస్థితి ఈ పంచాయతీల్లో మరింత దారుణంగా మారింది. అభివృద్ధి నామమాత్రం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామలను విలేనం చేశారు తప్ప కొత్త మురుగు కాలువల నిర్మానాలు జేరగడం లేదు అని ప్రజలు అంటున్నారు. ఈ గ్రామాలను అభివృద్ధి చేయాలనీ కోరుతున్నారు. కేంద్రం నుండి నిధులు తెప్పించెందుకు కర్నూలు ఎంపి నాగరాజు సహకరిచాలి అని పార్ల మెంట్ సమావేశాల సమయం లో ఈ విషయం లేవనేత్తి నిధులు మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



## బొంబాయి నుండి భూగర్భ శాఖ నిపుణులు

కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజి నిర్మాణానికి వీలు అవుతుందా లేదా అని పరిశీలించేందుకు బొంబాయి నుండి నిపుణులు అప్పట్లో వచ్చి పరిశీలన చేశారు. భూమిలోపల రాయి ఎక్కువ ఉందని ఈ రాతి కతువలు తొలగించాలి అంటే నిధులు ఎక్కువ అవసరం అవుతాయిని చెప్పారు. దీంతో పనులు చేసేందుకు కాంట్రాటర్లు ముందుకు రాలేదు. ఏ ప్రభుత్యం అధికారం లోకి వచ్చిన ఈ విషయం గురించి పట్టించు కోలేదు.

## ... కేంద్ర ప్రభుత్యం సహకరిచాలి...

### మేయర్ బీ వై రామయ్య

భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు ఎక్కువ అవసరం అవుతాయి. ఇందుకు ఒక రాష్ట్ర ప్రభుత్యం వల్ల సాధ్యం కాదు. కేంద్ర ప్రభుత్యం సహరిస్తే ఫలితం ఉంటుంది. భూమిలో రాతి పొరలు ఎక్కువగా ఉన్నాయి. ఇందుకు నిధులు ఎక్కువ అవసరం అవుతాయి. 2005 -2006 లో అప్పటి కర్నూలు మేయర్ రఘురామి రెడ్డి అప్పటి కేంద్ర పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి జయలపాల్ రెడ్డి కి ప్రతిపాదనలు పెట్టారు. కర్నూలు లో ఈ నిర్మాణం వీలు పడదు. భూమి లో నాప రాయి ఎక్కువ ఉన్న కారణం వల్ల అది తొలగించాలి అంటే ఇబ్బంది ఉంటుందని ఇందుకు ఎమ్మిగనూరుకు నియోజక వర్గానికి భూగర్భ డ్రైనేజి నిర్మాణం చేపట్టెందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు డ్రైనేజి కంటే ముఖ్యం తాగునీరు కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య ఎక్కువ ఉంది ఈ సమస్య పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com